క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



ఎంపీ వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న శ్రీనివాసరావు

చీమకుర్తి: వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి చీమకుర్తి జెడ్పీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేమా శ్రీనివాసరావుకు సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని వైవీ నివాసంలో శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తనకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవి ఇప్పించిన సందర్భంగా వైవీ సుబ్బారెడ్డికి వేమా కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీల్లో రాజకీయ సిఫార్సులు అన్యాయం

ఒంగోలు వన్‌టౌన్: ప్రభుత్వ సాధారణ బదిలీల్లో రాజకీయ నాయకుల సిఫార్సులతో చిరుద్యోగులకు శాపాలుగా మారాయని మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షుడు కే సుజన్ మాదిగ అన్నారు. ఒంగోలు అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ శాఖలో పనిచేస్తున్న పంచాయతీ, సచివాలయాల్లో పని చేస్తున్న కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లను రాజకీయ నాయకుల జోక్యంతో సుదూర ప్రాంతాలకు బదిలీలు చేశారన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కౌలు కార్డులతో ఉపయోగాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో కిషోర్‌బాబు

కొత్తపట్నం: ప్రతి కౌలు రైతు కౌలు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.కిషోర్‌బాబు అన్నారు. మండలంలోని సంకువారిగుంట గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వర్తిస్తాయన్నారు. ఖరీఫ్ పంట కాలంలో వేసే ప్రతి పంటను రైతులు ఈ పంటలో నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ఏఈవో సీహెచ్ అజయ్ కుమార్, వీఏఏ పి.శ్రీనివాసరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోటి పద్మావతి, కాశిం బీ, వెంకటరమణమ్మ, నీరజ, రైతులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కొండపి: మండలంలోని మిట్టపాలెం ఎంపీపీ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న అవ్వారి పిచ్చమ్మ, ముప్పరాజు వీరయ్యను గ్రామస్తులు మంగళవారం సన్మానించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు జి.సురేష్‌బాబు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే కాకుండా పాఠశాలలో అభివృద్ధిలో కూడా వారి శ్రమ ఉందని కొనియాడారు. అనంతరం గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ రమేష్‌బాబు, వైస్ చైర్మన్ తిరుపతమ్మ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

కనిగిరిరూరల్: బాలల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అందరూ సమష్టి కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ బాలల అక్రమ రవాణా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన అవగాహన, ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలలను అక్రమ రవాణా చేయడం, కొనడం, అమ్మడం, బలవంతంగా ప్రలోభపెట్టి తరలించడం నేరమన్నారు. సీడీపీఓ సరోజినీ మాట్లాడుతూ బాల్య వివాహాలను అడ్డుకట్ట వేయడం వల్ల బాలల అక్రమ రవాణాను నిరోధించవచ్చన్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు మంద్రు రమేష్ బాబు, సూపర్‌వైజర్ సుమతి, నవకుమార్ పాల్గొన్నారు.

చెత్తబండి తిరగదండి.. అధికారులు మారరండి !



చర్చి దగ్గర డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త



పాటిమీదపాలెంలో దోమలకు ఆవాసాలుగా మారిన డ్రైనేజీ వ్యవస్థ



పులికొండ పాఠశాల వద్ద ఉన్న మురుగు కాల్వ

- గ్రామాల్లో అటకెక్కిన పారిశుధ్యం
- ఎటుచూసినా చెత్తకుప్పలు, వ్యర్థాలు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు



ఇలపావులూరు ఎస్సీ కాలనీలో సైడు కాల్వల దుస్థితి ఇలా ..



సైడు కాలువల్లో పెరుగుతున్న పిచ్చి మొక్కలు

చీమకుర్తి రూరల్:

గ్రామాల్లో పారిశుధ్యం పరిహాసంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పారిశుధ్యమా అంటే ఏమిటి ! అనే పరిస్థితులకు ప్రజలు అలవాటు పడుతున్నారంటే సమస్య తీవ్రత ఎంతో అర్థమవుతోంది. మండలంలోని పలు గ్రామాలు పారిశుధ్య లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. పారిశుధ్య పనులు చేయకపోవడంతో మురికి కూపాలుగా మారిపోతున్నాయి. మండలంలో 24 పంచాయతీలు, 42 గ్రామాలు ఉన్నాయి. మండల పరిధిలోని పడమటినాయుడుపాలెం సచివాలయ పరిధిలోని పాటిమీదపాలెంలోని ఎస్సీ కాలనీ, ఇలపావులూరులోని ప్రధాన వీధుల వెంట పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. సైడుకాలువలు ఉన్నా వాటిని నిర్వహించలేని దుస్థితి నెలకొంది. చర్చి చుట్టు పక్కల, అన్నీ వీధుల కాలువల్లో పూడికతీత కొద్ది నెలలుగా తీయకపోవడంతో అవి మురికికూపాలుగా మారి దోమలకు ఆవాసాలుగా మారిపోయాయి. దోమకాటు వలన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు పారిశుధ్యంపై దృష్టి సారించి దోమల బెడద నుంచి కాపాడాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రవిబాబును కలసిన యద్దనపూడి నాయకులు



రవిబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఒంగోలు సిటీ: ఒంగోలు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిఇ చుండూరి రవిబాబును యద్దనపూడి మండల వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు. పార్టీ పటిష్టత కోసం తామంతా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. మాజీ ఎంపీపీ మువ్వల రాంబాబు, మానుకొండ శ్రీనివాసరెడ్డి, అట్లూరి లక్ష్మి నారాయణ రెడ్డి, జాగర్లమూడి నాయకులు, తదితరులు ఆయనను కలసిన వారిలో ఉన్నారు.

కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చాలి



మాట్లాడుతున్న ఏపీ అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ఒంగోలు సబర్బన్: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని ఏపీ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుసాల సుబ్బరామ్మ డిమాండ్ చేశారు. ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం ముందు మంగళవారం ఇంజనీరింగ్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపిన ఆమె మాట్లాడుతూ జులై 12వ తేదీ అర్ధరాత్రి నుండి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు పిలుపునిచ్చారన్నారు. అయినా ప్రభుత్వం సమస్యలను పెడచెవిన పెట్టటంతో ధర్నాకు ఇంజనీరింగ్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికులు దిగాల్సి వచ్చిందన్నారు. కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా జూలై 12వ తేదీన అర్ధరాత్రి నుంచి విధులు బహిష్కరణ చేసి సమ్మె చేస్తున్నారని చెప్పారు. జీవో నెంబర్ 37 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్ , మున్సిపల్ ఇంజినీరింగ్ యూనియన్ నాయకులు కే వెంకట్రావు, మోహన్‌రావు, జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

సంతనూతలపాడు: మండలంలోని కామేపల్లి వారి పాలెం గ్రామంలో మంగళవారం పారిశుధ్య పనులను ఎంపీడీవో డీ సురేష్‌బాబు పరిశీలించారు. ప్రతిరోజు ఇంటింటా చెత్త సేకరణ జరగాలని, సైడ్ కాలవల్లో మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి ఎస్. శ్రీకళను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ జాగర్లమూడి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన ఇన్‌చార్జి మేరుగు నాగార్జున
- జగనన్న చేసిన మేలును, చంద్రబాబు మోసాలను వివరించాలి



చంద్రబాబు మోసాలను తెలిపే క్యూఆర్ కోడ్‌ను విడుదల చేస్తున్న నాగార్జున, నాయకులు

నాగులుప్పలపాడు: ఎన్నికల సమయంలో సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నిలువునా మోసం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసాలను ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మేరుగు నాగార్జున తెలిపారు. మంగళవారం నాగులుప్పలపాడు మండల నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ప్రజలకు ఏమి హామీలు ఇచ్చి ఎలా మోసం చేశారో అన్న వివరాలతో కూడిన క్యూర్ స్కానర్ కోడ్‌ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో జగనన్నకు, చంద్రబాబుకు ఉన్న తేడాను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. దీంతో పాటు సూపర్ సిక్స్ హామీల ద్వారా లబ్ధిదాలరులను చంద్రబాబు ఎలా మోసం చేశాడు.. ? ఒక్కో కుటుంబానికి ఎంత నష్టం వచ్చేలా చేశాడు ? అన్న వివరాలను నేరుగా ప్రజల ముందు స్కాన్‌చేసి ప్రతి కుటుంబం నష్టపోయిన లబ్ధిని వారికే అర్థమయ్యేలా ప్రతి కార్యకర్త వివరించాలని సూచించారు. అనంతరం చంద్రబాబు మోసాలను తెలియజేసే క్యూర్ స్కానర్ వివరాలను నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొమ్మూరి కనకారావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, మేధావుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల సుధాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పేరాల చెన్నకేశవులు, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలినేని కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు కాటూరి ఆదియ్య, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, పార్టీ మండల అనుభంధ సంఘాల అధ్యక్షుడు ఇమ్మిశెట్టి బాలకృష్ణ, పాదర్తి శివ, సర్పంచ్‌లు ఇనగంటి వెంకట రమణారెడ్డి, ఘట్టమనేని అశోక్, ఎంపీటీసీ పొద పవన్, మద్దిసాని నాగేశ్వరావు, గండు వెంకట్రావు, కందుల దానియేలు, కవిల వీరయ్య, తోకల శ్రీనివాసరావు, గండు హరిబాబు, అత్తంటి యేసు, ధాకా అంజిరెడ్డి, కోడె సుబ్బయ్య, మోహనరావు, అక్కి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతకు సత్కారం



ప్రశాంతి జాయ్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

కొత్తపట్నం: సామాజిక సేవకురాలు, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ప్రశాంతి జాయ్ పురస్కారం అందుకున్నందుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో పీవీ నర్సింహారావు, ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు–2025 తెలుగు–వెలుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చేసిన సేవలకు పురస్కారం లభించింది. కొత్తపట్నం గ్రామానికి చెందిన డాక్టర్ ప్రశాంతి జాయ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోట్ల ఫౌండేషన్ ద్వారా మహిళల్లో వచ్చే క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు, నివారణ, చికిత్సల గురించి వివరించారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

నవధాన్యాల సాగుతో భూసారం పెంపు



మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయ అధికారిణి సుభాషిణి

సంతనూతలపాడు: నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వీ సుభాషిణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మంగమూరు, బొడ్డువారిపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిణి పి.పావని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిణి రైతులతో మాట్లాడుతూ.. ప్రధాన పంట వేసే ముందు తొలకరి వర్షాలకు ముందు నవధాన్యాలను సాగు చేయడం వలన భూమికి కావాల్సిన పలు రకాల పోషకాలు అందుతాయన్నారు. ఇలా పోషకాలను అందించడం వల్ల ప్రధాన పంటకు అయ్యే ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఒకే రకపు పంట కాకుండా పలు పంటల విధానం ఆచరించి పంటలు పండించడం వల్ల ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి కావాల్సిన కషాయాలు, ద్రావణాలు, ఘన జీవామృతం తమ సిబ్బంది ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

ప్రీమియం చెల్లించాలి..

ఏవో పావని మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు అందరూ రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల్ని సంప్రదించి తప్పనిసరిగా ఈ–పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' కింద నువ్వుల పంటకు ఇన్సూరెన్స్ కలదని, అదే విధంగా ప్రస్తుతం మండలంలోని నువ్వుల పంట సాగు చేసి ఉన్న ప్రతి ఒక్క రైతు ఒక ఎకరానికి రూ.180 ఇన్సూరెన్స్ ప్రీమియం తప్పకుండా కామన్ సర్వీస్ సెంటర్లలో గాని, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద గాని చెల్లించాలని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారిణి కె.అనురాధ తమ శాఖలో అమలవుతున్న వివిధ రకాల పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు ఎస్. వెంకటరావు, కేవీ సుబ్బారెడ్డి, వీఏఏలు ఎం.సౌజన్య, డీ.సుప్రజ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నటులు సరోజదేవి, కోటాకు నివాళులు




సరోజాదేవి, కోట శ్రీనివాసరావుకు నివాళులర్పిస్తున్న కళాకారులు

ఒంగోలు మెట్రో: సినిమా రంగంలో గత మూడు రోజుల్లో మంచి నటులను కోల్పోవడం బాధగా ఉందని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఒంగోలు నగర గాయనీమణులు సమైక్యంగా మహానటి అందాలతార, పద్మశ్రీ, పద్మభూషణ్ బీ సరోజాదేవి, సినీ నటుడు కోటా శ్రీనివాసరావు మృతికి సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాకారులు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ, ఏల్చూరి అనంతలక్ష్మి, లక్ష్మీ తులసి, తాళ్లూరి శ్రీదేవి సిహెచ్ శేషారత్నం, నిర్మలమ్మ, యశోద, ఎస్ వెంకటలక్ష్మి, అలాగే ఎస్కే బాబు నక్కాసుకుమార్, తబలా పాండు తదితరులు పాల్గొన్నారు.


సమస్యలు పరిష్కరించాలని కార్మికుల ధర్నా

కనిగిరిరూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు పీసీ కేశవరావు మాట్లాడుతూ కార్మికులకు జీఓ నం.36 ప్రకారం జీతాలు ఇవ్వాలని, సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని, మున్సిపల్, ఇంజినీరింగ్ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చార్లస్, లక్ష్మయ్య, ప్రసాద్, నరేంద్ర, మనోహర్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల జాబితా నిర్వహణపై బీఎల్‌వోలకు శిక్షణ



నాగులుప్పలపాడులో శిక్షణలో సర్టిఫికెట్‌లు అందిస్తున్న అధికారులు



కొత్తపట్నంలో శిక్షణలో పాల్గొన్న బీఎల్వోలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన అధికారులు

నాగులుప్పలపాడు: కేంద్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రం నాగులుప్పలపాడులో బీఎల్‌వోలకు శిక్షణ అందించినట్లు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్ తెలిపారు. బీఎల్‌వో లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణల గురించి వివరించారు. శిక్షణ అనంతరం బూత్ స్థాయి అధికారులకు పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ లు అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఈడీటీ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపట్నంలో..

కొత్తపట్నం: బీఎల్వోలు ఓటుపై ప్రతి అంశం తెలిసి ఉండాలని తహసీల్దార్ శాంతి బీఎల్‌వోలను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత



విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న ఎంఈఓలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని సి.నాగులవరం జెడ్పీహెచ్‌ఎస్‌పాఠశాలలో మంగళవారం పాఠశాల హెచ్ఎం బుడాల డేవిడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాత శ్రీనివాసవర్మ అందజేసిన విద్యా సామగ్రిని ఎంఈఓలు జె.ప్రసాదారావు, రాజాల కొండారెడ్డి అందజేశారు. అదేవిధంగా సి.నాగులవరం, చింతపూడు, కోమటిగుంట్ల ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు 390 మందికి వీటిని అందజేశారు. కార్యక్రమంలో హస్తి వీరాంజనేయులు, ముప్పాళ్ల వసంతకుమార్, కిరణ్, కృష్ణ, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.